www.jananinadam.com

RNI NO:TGTEL/25/A0870

Follow :

జనినాదం

ప్రతి అక్షరం - సామాన్యుడి అయుధం

తెలుగు దినపత్రిక

జిల్లా వారిగా విలేకర్లు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ. అవినీతి పై సమరాన్ని సాగిస్తున్న జనినాదం తెలుగు దినపత్రికలో చేయుటకు అను భవం ఉన్న ఆసక్తి గత వారికి అవకాశం కలదు. అన్ని జిల్లా లు,డివిజన్లు, మున్నిపల్ మరియు మండలాల వారిగా విలేకరుల కావలేను,

సంప్రదించాల్సి నెంబర్

9550100197,9490111460

మంగళవారం 11 -08- 2026

సంపుటి : 2 సంచిక : 105

ఆసిఫాబాద్ Asifabad

హైదరాబాద్ Hyderabad

ఎడిటర్ : జాధవ్ రోహిదాస్ Editor: JADAV ROHIDAS

పేజీలు : 04

వెల: రూ.2.00

Simultaneously published from ,Asifabad, Karimnagar, Adilabad , www.jananinadam.com



2వ పేజీలో...

మన కీర్తిపతాకను రెపరెపలాడించారు

కామన్వెల్త్ క్రీడాకారులకు ప్రధాని మోడీ అభినందనలు

న్యూఢిల్లీ, ఆగస్ట్ 10: దేశ కీర్తిపతాకను అంతర్జాతీయ స్థాయిలో నిలిపిన క్రీడాకారులను ప్రధాని మోడీ అభినందించారు. మీ గెలుపు... మీకే కాదు.. దేశానికి గర్వకారణమని వారిని ప్రశంసించారు. భారత బాక్సర్ లవ్లీనాపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రశంసల వర్షం కురిపించారు. కామన్వెల్త్ గేమ్స్ పతకాలు సాధించిన అథ్లెట్లు ఆదివారం ప్రధానిని కలిసిన సంగతి తెలిసిందే. వారి లడ్డూలు తినిపించారు.

అమిత్ షా వివరణ ఇవ్వాల్సిందే

అప్పటి వరకు పార్లమెంట్లో ప్రతిష్ఠంభన తప్పదు

హెచ్చరించిన ప్రియాంక, రాహుల్ గాంధీ

2వ పేజీలో...



న్యూఢిల్లీ, ఆగస్ట్ 10: పార్లమెంట్ మార్చ్ సందర్భంగా విద్యార్థులపై ఢిల్లీ పోలీసులు లాఠీచార్జ్ చేయడంపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ వివరణ ఇవ్వాలని ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ పట్టుబడుతోంది.ప్రకటన వచ్చేవరకు పార్లమెంట్లో అధికార, ప్రతిపక్షాల మధ్య ప్రతిష్ఠంభన కొనసాగుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా తేల్చి చెప్పారు. సోమవారం పార్లమెంట్ హౌస్ కాంప్లెక్స్లో ప్రియాంక గాంధీ మీడియాతో మాట్లాడుతూ.. 'కేంద్ర హోంశాఖ మంత్రి



సాగర్లో ముగిసిన వరుణయాగం...

పూర్ణాహుతిలో పాల్గొన్న రేవంత్ దంపతులు

వేకువజామునే క్రతువు ప్రారంభించిన ఉత్తమ్ దంపతులు

నాగార్జునసాగర్,గస్ట్ 10: రాష్ట్రవ్యాప్తంగా సమృద్ధిగా వర్షాలు కురిసి జలాశయాలు నిండాలని, రైతాంగం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ తెలంగాణ ప్రభుత్వం నాగార్జునసాగర్ వేదికగా 'మహా వరుణ యాగం' నిర్వహించింది. నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ లోని విజయ్ విహార్ టూరిజం గెస్ట్హౌస్ ప్రాంగణంలో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఈ విశిష్ట ఆధ్యాత్మిక క్రతువును చేపట్టారు. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ అర్చకులు, వేదపండితుల ఆధ్వర్యంలో 108 మంది రుత్విక్కులు 11 హోమగుండాలతో ఈ మహా యాగాన్ని శాస్త్రోక్తంగా పూజలు జరిపి పూర్తి చేశాడు. ఈ వరుణ యాగంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులు పాల్గొని హోమగుండంలో పూర్ణాహుతి సామాగ్రిని సమర్పించారు. కృష్ణా, గోదావరి నదులు జలకళను సంతరించుకోవాలని, రాష్ట్రంలోని చెరువులు, రిజర్వాయర్లు నిండి పంటలు సమృద్ధిగా పండాలని సీఎం దంపతులు వరుణ దేవుడిని ప్రార్థించారు. ఈ క్రతువులో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొనగా, శాస్త్రోక్తంగా నిర్వహించిన మహాపూర్ణాహుతితో ఈ వరుణ యాగం ప్రశాంతంగా ముగిసింది. రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురిసి రాష్ట్రం పాడిపంటలతో విలసిల్లాలని కాంక్షిస్తూ..ప్రభుత్వం వరుణయాగం నిర్వహిస్తోంది. సోమవారం తెల్లవారుజామున ఆదిపూజ నిర్వహించి యాగ క్రతువును ప్రారంభించారు. మంత్రి ఉత్తమ్ కుమార్రెడ్డి దంపతులు ఈ యాగంలో పాల్గొన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, దేవాదాయశాఖ



మంత్రి కొండా సురేఖ, మాజీమంత్రి జానారెడ్డి, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజాప్రతినిధులు యాగ క్రతువులో పాల్గొన్నా

బీసీలతో పాటు అన్ని కులాలకు సేమానే అవకాశాలు

రాజకీయాలకు అతీతంగా పనిచేయాల్సిన అవసరం ఉంది

స్వయం శక్తితో ఎదిగిన వ్యక్తి సర్వాయి పాపన్న

సచివాలయం ఎదురుగామహనీయుల విగ్రహాలు ఏర్పాటు

పిసిసి చీప్ మహేశ్ కుమార్ గౌడ్ వెలడి

హైదరాబాద్,ఆగస్ట్ 10: తెలంగాణలో బీసీలతో పాటు అన్ని కులాలకు సమాన అవకాశాలు కల్పిం చేందుకు రాజకీ యాలకు అతీతంగా పనిచే యాల్సిన అవ సరం ఉందని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ అన్నారు.



2వ పేజీలో...

మజ్లిస్కు కొమ్ముకాస్తున్న రంగనాథ్

నాదరుల్ ఆక్రమణలపై చర్యలు తీసుకుని హైడ్రా మీడియాతో చిట్ చాట్లో రాంచంద్రరావు విమర్శలు

హైదరాబాద్,ఆగస్ట్ 10: హైడ్రా కమిషనర్ రంగనాథ ప బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు మరోసార్ హాట్ కామెంట్స్ చేశారు. హైకోర్టు చెప్పినా రంగనాథ్ తీరు మారడం లేదని వ్యాఖ్యానించారు. సోమవారం మీడియాతో నిర్వహిం చిన చిట్చాట్లో మాట్లాడుతూ.. రంగనాథ్కు మజ్లిస్ మీదున్న ప్రేమ.. ప్రజల మీద లేదని విమర్శించారు. కోర్టు తప్పుదోవ పట్టిస్తూ కాలయాపన చేయడం సరికాదన్నారు. నాదరుల్లో చాలా ఎకరాల ప్రభుత్వ భూమిని హైడ్రా ఎందుకు పరిరక్షించడం లేదని ప్రశ్నించారు.

2వ పేజీలో...



తెలంగాణ కోసం పోరాడిన నిస్వార్థ ఉద్యమకారుడు పెద్ది సుదర్శన్ రెడ్డి

పెద్ది జ్ఞాపకాలు మన గుండెల్లో ఎప్పటికీ పదిలంగా ఉంటాయి

హరీష్ రావు

నర్సంపేట10: నల్లబెల్లిలో జరిగిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ పెద్ది సుదర్శన్ రెడ్డి దశదిన కర్మ, సంస్మరణ సభ బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీష్ రావు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ పెద్ది సుదర్శన్ రెడ్డి తో నాకు రెండున్నర దశాబ్దాల సుదీర్ఘ అనుబంధం ఉంది. కేసీఆర్ ఆలోచనలకు అనుగుణంగా ఆయనతో కలిసి అనేక పోరాటాల్లో, ఉద్యమాల్లో,



2వ పేజీలో...

తెలంగాణలో ముగిసిన సర్ ప్రక్రియ

73 లక్షల 95 వేల 954 ఓట్లు తొలంగించినట్లు సమాచారం

హైదరాబాద్,ఆగస్ట్ 10: తెలంగాణలో ఓటరు ప్రత్యేక సమగ్ర సవరణ సర్ ప్రక్రియలో 73 లక్షల 95 వేల 954 ఓట్లు తొలంగించినట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో సోమవారం 'సర్' ప్రక్రియ ముగియనుంది. ఇప్పటి వరకు 2,64,30,494 2 ఎన్యూమరేషన్

2వ పేజీలో...

కమలాపూర్ లో డబుల్ బెడ్రూం ఇండ్ల పంపిణీ రసాభాస

హనుకొండ 10: కమలాపూర్ లో డబుల్ బెడ్రూం ఇండ్ల పంపిణీ రసాభాస గా మారింది. మంత్రులు వర్సెస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వాగ్వాదం నడిచింది. డబుల్ బెడ్రూం ఇండ్లను వదిలేస్తే, నిధులు ఇచ్చి పూర్తిచేసి ఇస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బరాబర్ కేసీఆర్ కట్టిండని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ శ్రేణుల వరన్పర నినాదాలు మిన్నంటాయి. పోలీసులు వెంటనే



బీఆర్ఎస్ శ్రేణులను బయటకు పంపించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన అప్పుల వల్ల ఇబ్బందులు పడుతున్నామని అనడంతో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి సభా వేదికపైనే లేచి వాగ్వాదానికి దిగారు.

భూభారతితో రైతులకు భరోసా కల్పించిన ప్రజాప్రభుత్వం

ఆర్భాటంగా మండలాలు, రెవెన్యూ డివిజన్లు ఎక్కడా కార్యాలయ భవనాల నిర్మాణమేదీ గత బిఆర్ఎస్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డ పొంగులేటి హుస్నాబాబ్ నియోజకవర్గంలో పలు కార్యక్రమాలు ప్రారంభం

హనుమకొండ,ఆగస్ట్ 10: రాష్ట్రవ్యాప్తంగా గత పాలకులు ఆర్భాటంగా అనేక డివిజన్లు, జిల్లాలు, మండలాలు ఏర్పాటు చేశారని.. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. అయితే వాటికి ఎక్కడ కూడా ఆఫీసులు, ఇతరత్రా సౌకర్యాలు ఏర్పాటు చేయలేదని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత రూ.600 కోట్లు మంజూరు



చేశామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 180 రెవెన్యూ తహశీల్దార్ కార్యాలయాలు, ఆర్డీవో కార్యాలయాలను యుద్ధ ప్రాతిపదికన సంవత్సరంలోపు పూర్తి చేశామని తెలిపారు. జిల్లాలోని ఎలకుర్తిలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్ పర్యటించారు. ఈ సందర్భంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీ, పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రులు పాల్గొన్నారు. అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. ధరణిని బంగాళాఖాతంలో వేశామని.. భూభారతి చేపట్టి రైతులకు పూర్తి భద్రత, భరోసా అన్నేలా భూములను ప్రక్షాళన చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. రాష్ట్రంలో ప్రతి రెవెన్యూ విలేజ్ లోని ప్రతి అంగుళాన్ని సర్వే చేసి

హర్ ఘర్ తిరంగా'తో ప్రతి ఇంటా దేశభక్తి చాటాలి

బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రానీచందర్ రావు పిలుపు

హైదరాబాద్10: హర ఘర్ తిరగా తో ప్రతి ఇంటా దేశశక్తి చాటాలని బిజేపీ తెలంగాణఅధ్యకుడు రాంచందర్రావు పిలుపునిచ్చారు.తన ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసిన . రానీచందర్ రావు ఆగస్టు 14న ట్యాంక్ బండ్ దగ్గర భారీ 'తిరంగా యాత్ర'పార్టీలకతీతంగా ప్రజలందరూ పాల్గొనాలని విజ్ఞప్తిప్రధానినరేంద్ర మోదీ పిలుపు మేరకు చేపట్టిన 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేయాలని బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రానీచందర్ రావు కోరారు.రాబోయే ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని, దేశం కోసం ప్రాణాలర్పించిన స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అందులో భాగంగానే ఈరోజు 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో పాల్గొని, తన ఊరిలో, తన గల్లీలోని యువతతో కలిసి ఆయన తన ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసినట్లు తెలిపారు. ప్రజలందరూ స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాల్గొని తమ



ఇళ్లపై జెండాలు ఎగురవేయాలని కోరారు.అలాగే ఆగస్టు 14న హైదరాబాద్ ట్యాంక్ బండ్ దగ్గర చాలా పెద్ద ఎత్తున 'తిరంగా యాత్ర' నిర్వహిస్తున్నామని వెల్లడించారు. ఈ యాత్ర ఏ ఒక్క పార్టీకో, రాజకీయాలకో సంబంధించింది కాదని... మన భారతదేశ ఐక్యతను, శక్తిని ప్రపంచానికి చాటిచెప్పడానికి, 'వికసిత భారత్' సంకల్పంతో చేపడుతున్న యాత్ర అని చెప్పారు. కాబట్టి హైదరాబాద్ ప్రజలందరూ కుల, మత, రాజకీయ విభేదాలను పక్కనబెట్టి, దేశం కోసం ఈ తిరంగా యాత్రలో పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎన్. రానీచందర్ రావు పిలుపునిచ్చారు.

జనినినాదం

మంగళవారం 11 ఆగష్టు 2026

బీసీలతో పాటు అన్ని కులాలకు సమాన అవకాశాలు

మొదటిపేజీ తరువాయి...

సర్వాయి పాపన్న వంటి వీరుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సర్వాయి పాపన్న గొప్పతనాన్ని వివరిస్తూ మహేష్ కుమార్ మాట్లాడుతూ... ఎంతో మంది రాజులు, చక్రవర్తులు చరిత్రలో ఉన్నప్పటికీ, చిన్న జాతిలో పుట్టి పోరాటంతో రాజుగా ఎదిగిన వ్యక్తి సర్వాయి పాపన్న అని అన్నారు. పుట్టరతోనే చక్రవర్తులుగా మారిన వారితో పోలిస్తే పాపన్న పోరాడి రాజయ్యారని పేర్కొన్నారు. మేము రాజులమే. మేము కూడా పాలించగలుగుతాం అనే ఆత్మవిశ్వాసాన్ని పేద, వెనుకబడిన వర్గాల్లో కల్పించిన గొప్ప వ్యక్తి సర్వాయి పాపన్న అని సుహేష్ కుమార్ జన్నారు. పేద వర్గాల జోసం పాపన్న పోరాటం చేశారని గుర్తు చేశారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కుల పెద్దలతో చర్చించి సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు మహేష్ కుమార్ తెలిపారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కూడా మాట్లాడినట్లు చెప్పారు. సెక్రటేరియట్ ముందు సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఏర్పాటు ముఖ్యమంత్రి సూచించినట్లు ఆయన తెలిపారు. త్వరలోనే విగ్రహాన్ని ఆవిష్కరిస్తామని వెల్లడించారు. విగ్రహాలు కేవలం పూలమాలలు వేసేందుకు మాత్రమే కాదని, ఆయా మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగేందుకే విగ్రహాలను ఏర్పాటు చేయాలని మహేష్ కుమార్ అన్నారు. సామాజిక సంస్కర్తలు జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలను కూడా కూడా ఆవిష్కరించనున్నట్లు మహేష్ కుమార్ తెలిపారు. సమాజంలోని వెనుకబడిన వర్గాలు. మహిళలు, పేదల కోసం పోరాడిన మహనీయుల స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. రాజకీయాలకు అతీతంగా రాహుల్ గాంధీ పాదయాత్ర పాదయాత్ర చేశారని మహేష్ కుమార్ పేర్కొన్నారు. ఎవడు ఎంతో.. వారికి అంత అనేది రాహుల్ గాంధీ నినాదమని తెలిపారు. అదే నినాదంతో తెలంగాణాలో కులగణన చేపట్టామని అన్నారు. రాష్ట్రంలో కులగణనకు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలిపాయని చెప్పారు. అయితే అసెంబ్లీలో కులగణనకు మద్దతు ఇచ్చిన బీజేపీ.. కేంద్ర స్థాయిలో మాత్రం దానిని అడ్డుకుంటోందని విమర్శించారు. బీసీలు తమ హక్కుల కోసం పోరాడితే కొందరు దానిని ఇతరులకు వ్యతిరేకంగా చేస్తున్న పోరాటంగా చిత్రీకరిస్తున్నారని మహేష్ కుమార్ అన్నారు. మా హక్కుల కోసం మేము పోరాడితే.. మాకు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని అంటున్నారు. మేము ఎవరికి వ్యతిరేశం కాదని స్పష్టం చేశారు. అన్ని కులాలను కలుపుకుని ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని అన్నారు. తన కులంనుంచి వ్యతిరేకత వచ్చే అవకాశం ఉందని తెలిసినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీసీలకు మద్దతు ఇచ్చారని, కులగణన చేపట్టారని పీర్కొన్నారు. ఎవరనీ ఇబ్బందులకు గురి చేయకుండా అన్ని కులాలను కలుపుకుని సమాన అవకాశాలలో ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. మంత్రిగా ఉన్న సమయంలో శ్రీనివాస్ గౌర్ పార్టీలకు అతీతంగా బీసీల కోసం, కులాల సంక్షేమం కోసం పనిచేశారని మహేష్ కుమార్ పేర్కొన్నారు. తాను పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత బీసీలతో పాటు ఇతర కులాలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని రాహుల్ గాంధీ సూచించారని తెలిపారు. ఈ క్రమంలో పార్టీ పదవుల్లో కూడా సామాజిక సమతుల్యతకు ప్రాధాన్యత ఇచ్చామని చెప్పారు. 79 శాశం ఉపాధ్యక్ష పదవులను బీసీ లకు ఇచ్చామని, అదే సమయంలో అన్ని కులాలకు సమానంగా అవకాశాలు కల్పించామని మహేష్ కుమార్ వెల్లడించారు. కులాల హక్కులు, సామాజిక న్యాయం వంటి ఇంశాల్లో రాజకీయ పార్టీలకు అతీతంగా కలిసి పనిచేయాల్సిన అవసరం. ఉందని అన్నారు. సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు, గౌరవం లభించేలా ముందుకు సాగడమే లక్ష్యంగా ఉండాలని పేర్కొన్నారు.

అమిత్ షా వివరణ ఇవ్వాల్సిందే

మొదటిపేజీ తరువాయి...

అమిత్ ప్రకటన ఇచ్చే వరకు పార్లమెంట్లో ప్రతిష్ఠంభన కొనసాగుతుంది' అని అన్నారు. ఢిల్లీ ఘటనపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా సమాధానం చెప్పి తీరాల్సిందేనని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. విద్యార్థులపై దాడి ఘటనపై ప్రకటన ఇవ్వడానికి ఆయన పార్లమెంట్కు రావాల్సిందేనని పట్టుబట్టారు. పోలీసుల దాడిలో యువతులు, మైనర్లు గాయపడ్డారని అన్నారు. కాల్పులపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో విచారణ జరగాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పోలీసులు జరిపిన దాడిపై ఎందుకు మౌనంగా ఉంటున్నారంటూ కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ప్రశ్నించారు. ఈ 'నేరం'పై ఆయన సమాధానం చెప్పాల్సిందేనని స్పష్టం చేశారు. ప్రయాగ్లో శనివారం జరిగిన 'ఛాత్రోంకీ గూంజ్' కార్యక్రమంలో ఓ విద్యార్థి నీట్కు సన్నద్ధమైన తాను సర్వం కోల్పోయానని, తనకు ఏ అవకాశాలు మిగల్లేదని ఆవేదనతో తెలిపాడని రాహుల్ వెల్లడించారు. ఢిల్లీలోని జంతర్ మంతర్వద్ద విద్యార్థుల ఆందోళన ముగిసి చాలా రోజులవుతునప్పటికీ ఇప్పటి వరకూ వారిపై పోలీసుల దాడికి సంబంధించి అమిత్ షా నోటి నుంచి ఒక్క మాట కూడా పెగల్లేదని రాహుల్ విమర్శించారు. మరోవైపు విద్యార్థులకు క్షమాపణ చెప్పడానికి బదులు వారిని క్షమిస్తున్నానంటూ ప్రధాని మోదీ తీరిక లేకుండా ఉన్నారని ఆక్షేపించారు.ప్రకటన వచ్చేవరకు పార్లమెంట్లో అధికార, ప్రతిపక్షాల మధ్య ప్రతిష్ఠంభన కొనసాగుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా తేల్చి చెప్పారు. సోమవారం పార్లమెంట్ హౌస్ కాంప్లెక్స్లో ప్రియాంక గాంధీ మీడియాతో మాట్లాడుతూ.. 'కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ ప్రకటన ఇచ్చే వరకు పార్లమెంట్లో ప్రతిష్ఠంభన కొనసాగుతుంది' అని అన్నారు. ఢిల్లీ ఘటనపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా సమాధానం చెప్పి తీరాల్సిందేనని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. విద్యార్థులపై దాడి ఘటనపై ప్రకటన ఇవ్వడానికి ఆయన పార్లమెంట్కు రావాల్సిందేనని పట్టుబట్టారు. పోలీసుల దాడిలో యువతులు, మైనర్లు గాయపడ్డారని అన్నారు. కాల్పులపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో విచారణ జరగాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పోలీసులు జరిపిన దాడిపై ఎందుకు మౌనంగా ఉంటున్నారంటూ కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ప్రశ్నించారు. ఈ 'నేరం'పై ఆయన సమాధానం చెప్పాల్సిందేనని స్పష్టం చేశారు. ప్రయాగ్లో శనివారం జరిగిన 'ఛాత్రోంకీ గూంజ్' కార్యక్రమంలో ఓ విద్యార్థి నీట్కు సన్నద్ధమైన తాను సర్వం కోల్పోయానని, తనకు ఏ అవకాశాలు మిగల్లేదని ఆవేదనతో తెలిపాడని రాహుల్ వెల్లడించారు. ఢిల్లీలోని జంతర్ మంతర్వద్ద విద్యార్థుల ఆందోళన ముగిసి చాలా రోజులవుతునప్పటికీ ఇప్పటి వరకూ వారిపై పోలీసుల దాడికి సంబంధించి అమిత్ షా నోటి నుంచి ఒక్క మాట కూడా పెగల్లేదని రాహుల్ విమర్శించారు. మరోవైపు విద్యార్థులకు క్షమాపణ చెప్పడానికి బదులు వారిని క్షమిస్తున్నానంటూ ప్రధాని మోదీ తీరిక లేకుండా ఉన్నారని ఆక్షేపించారు.

మజ్లిస్కు కొమ్ముకాస్తున్న రంగనాథ్

మొదటిపేజీ తరువాయి

అక్కడ ఎన్నో ఎకరాల భూమిలో అక్రమ కట్టడాలు జరుగుతున్నాయని తెలిపారు. వేల ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడామని చెబుతున్న హైడ్రా.. మరి ఆ భూములను ఎక్కడ దాచిపెట్టారని.. ఎందుకు ప్రజల ముందు ఉంచడం లేదని నిలదీశారు. పరిపాలనలో లోపంతోనే అధికారులపై ఆరోపణలు వస్తున్నాయని రామచందర్రావు విమర్శించారు. సల్కమ్ చెరువులో అక్రమ నిర్మాణాలపై హైడ్రా చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. కోర్టులను కూడా అధికారులు తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. న్యాయస్థానాల ఆదేశాలున్నా చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. ప్రభుత్వ భూములను ఎవరు కబ్జా చేసినా చూస్తూ ఊరుకోం. క్యూర్పై ఆగస్ట్ 15 తర్వాత భాజపా ఆధ్వర్యంలో సెమినార్ నిర్వహిస్తాం. ఆ తర్వాత ఉద్యమాలు ఉధృతం చేస్తాం. భాజపా రాష్ట్ర అధ్యక్షుడిని రెండేళ్ల తర్వాత తప్పకుండా మారుస్తారు. ఎస్ఐఆర్ ప్రక్రియ ముగిసిన తర్వాత జీహెచ్ఎంసీ ఎన్నికలు ఉంటాయని అనుకుంటున్నాం. ఇథనాల్ వాహనాల ఇంజిన్లు పాడైపోతాయని ఇండియా కూటమి తప్పుదు ప్రచారం చేస్తోందని రామచందర్రావు అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరుణయాగం చేస్తే.. తాము రాష్ట్రంలో కాంగ్రెస్ కొట్టుకుపోవాలని వాయు యాగం చేస్తామన్నారు. వానాకాలం అంతా అయిపోయాక రేవంత్ రెడ్డిది ఇదో కొత్త నాటకమంటూ విమర్శించారు. రాష్ట్రంలో ఎల్నినో ఉన్న విషయం సీఎంకు తెలియదా అని రాంచందర్ రావు ప్రశ్నించారు.

ప్రతి ఇంటి పై జాతీయ జెండా ఎగరేయండి

: కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపు



హైదరాబాద్ 10: హైదరాబాద్ లోని తన నివాసంలో జాతీయ జెండాను ఎగరేసిన కేంద్ర మంత్రిఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని దేశవ్యాప్తంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'హర్ ఘర్ తిరంగా' అభియాన్ కార్యక్రమాన్ని రాష్ట్రమంతా విజయవంతం చేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపు ఇచ్చారు. అందులో భాగంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగిరేలా బిజెపి శ్రేణులు కృషి చేయాలని కోరారు.'హర్ ఘర్ తిరంగా అభియాన్' ప్రోగ్రాం పురస్కరించుకుని కేంద్ర మంత్రి బండి సంజయ్ హైదరాబాద్ లోని తన నివాసం వద్ద జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం పార్లమెంట్ సమావేశాల్లో పాల్గొనేందుకు ఢిల్లీ బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు.దేశవ్యాప్తంగా 'హర్ ఘర్ తిరంగా' అభియాన్ ప్రోగ్రామ్లు నేటి నుండి హర్ ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమం ప్రారంభం కానున్న నేపథ్యంలో తిరంగా యాత్ర'లను విజయవంతంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు కోరారు.కుల, మత, వర్గాలకు అతీతంగా ప్రతి భారతీయుడు, విద్యార్థులు పెద్ద ఎత్తున భాగస్వామ్యమై స్వచ్ఛందంగా తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేయాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశంపై తమకున్న భక్తిభావాన్ని చాటుకోవడానికి ఇది సువర్ణావకాశమని పేర్కొన్నారు.

రానున్న రోజుల్లో ఎల్ నినో ప్రభావం

: కలెక్టర్ చిత్రా మిశ్రా



కరీంనగర్ 10: కలెక్టర్ మాట్లాడుతూ వరికి ప్రత్యామ్నాయ పంటలు వేయాలిరైతులు పంట మార్పిడి చేసేలా వ్యవసాయ అధికారులు ప్రోత్సహించాలి జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా. ఆగస్టు, సెప్టెంబర్ మాసాలలో ఎల్ నినో ప్రభావం ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా నేపథ్యంలో, రానున్న రోజుల్లో వర్షపాతం తక్కువగా నమోదు అయ్యే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో నీరు ఎక్కువగా అవనరమయ్యే వరి సాగుకు బదులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని తెలిపారు. ఈ దిశగా వ్యవసాయ అధికారులు రైతులకు తగిన సలహాలు, సూచనలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలో సుమారు 3 లక్షల 44 ఎకరాల సాగు విస్తీర్ణం ఉందని, అన్ని పంటలూ కలిపి ఇప్పటివరకు 2 లక్షల 86 వేల ఎకరాల్లో సాగు ప్రారంభమైందని తెలిపారు. ఇందులో కేవలం వరి మాత్రమే 2 లక్షల 21 వేల ఎకరాల్లో నాట్లు వేశారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మిగతా సాగు భూముల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ వరి పంట సాగు చేయవద్దని కోరారు. ఎల్ నినో ప్రభావంతో రానున్న రోజుల్లో వర్షపాతం మరింత తగ్గే అవకాశం ఉందని, ఇప్పటికీ భూగర్భ జలాలు ఆశాజనకంగా లేవని, చెరువులు కుంటల్లో నీరు అంతంత మాత్రమే ఉండడం వల్ల వరి సాగు చేస్తే ఇబ్బందులు ఎదురవుతాయని అన్నారు. అందువల్ల వరికి బదులుగా పప్పు దినుసులు, నూనె గింజలు, తృణ ధాన్యాలు వంటివి సాగు చేయాలన్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా వీటిని పండించవచ్చని, వీటికి మార్కెట్లో డిమాండ్ తో పాటు ధర కూడా ఉందని తెలిపారు. అదేవిధంగా ప్రత్యామ్నాయ వంటగా మొక్కజొన్న సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. గత ఏడాది కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి మొత్తం మొక్కజొన్న పంటను రైతుల నుండి ప్రభుత్వం విజయవంతంగా కొనుగోలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రత్యామ్నాయ పంటలకు అవసరమైన వాతావరణ పరిస్థితులు, విత్తనాల నిల్వ, నేల రకం తదితర సమాచారాన్ని రైతులకు తెలియజేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. గ్రామసభలు, రైతు వేదికల్లో ప్రత్యామ్నాయ వంటల సాగు ఆవశ్యకతను రైతులకు వివరించాలని, ప్రత్యామ్నాయ పంటల సాగుకు రైతులకు అన్ని విధాల వ్యవసాయ అధికారులు సహకరిస్తారని తెలిపారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ రైతులకు ఎదురవుతున్న సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు.

తెలంగాణ కోసం పోరాడిన నిస్వార్థ ఉద్యమకారుడు పెద్ది సుదర్శన్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి...

ఉపఎన్నికల్లో నేను పనిచేశానని అన్నారు.తెలంగాణ కోసం ప్రాణాలు, ఆస్తులు, పదవులు ఏవీ లెక్కచేయకుండా పోరాడిన నిస్వార్థ ఉద్యమకారుడు పెద్ది సుదర్శన్ రెడ్డి. మానుకోట సంఘటన అయినా, పరకాల, స్టేషన్ ఘనపూర్ ఉపఎన్నికలైనా.. ప్రతి చోటా పెద్ది సుదర్శన్ రెడ్డి పోరాట స్ఫూర్తి, ఆయన కష్టం ముందుండేది. సమైక్యవాదులు తెలంగాణ గడ్డ మీద అడుగుపెడుతుంటే.. వారి బుల్లెట్లను, రాళ్లను సైతం లెక్కచేయకుండా ముందుండి అడ్డుకున్న పోరాట యోధుడు పెద్ది. తెలంగాణ వచ్చే వరకు రాష్ట్ర సాధన కోసం పోరాడాడు. రాష్ట్రం వచ్చాక నర్సంపేట అభివృద్ధి కోసం ఎంతో తపన పడ్డాడు. ఎమ్మెల్యేగా ఓడిపోయినప్పటికీ, ఆయన పోరాట స్ఫూర్తిని గుర్తించిన కేసీఆర్ .. క్యాబినెట్ ర్యాంక్ ఇచ్చి సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ఛైర్మన్గా అవకాశం కల్పించారని అన్నారు.రామప్ప, పాకాల, లక్నవరం చెరువులకు దేవాదుల నీళ్లను అందించాలని కేసీఆర్ ని కోరి సాధించాడు. ఆయన అభ్యర్థన మేరకే కేసీఆర్ ఆనాడు దేవాదుల నీటిని విడుదల చేశారు. ఆ చెరువులకు దేవాదుల నీళ్లు వస్తున్నాయంటే అది ముమ్మాటికీ పెద్ది సుదర్శన్ రెడ్డి కృషే. తన ప్రాంత రైతులు రెండు పంటలు పండించుకోవాలని రాత్రింబవళ్లు తండ్లాడిండు. కేసీఆర్ ఆశీస్సులతో ఈ ప్రాంత ప్రజలకు గోదావరి జలాలను అందించాడు. రాష్ట్రంలో జిల్లా కేంద్రం కాని చోట మెడికల్ కాలేజీ సాధించిన ఏకైక నియోజకవర్గం నర్సంపేట. కేసీఆర్ ఆలోచనతో పాటు, ఈ ప్రాంతం మీద పెద్ది సుదర్శన్ రెడ్డికి ఉన్న ప్రేమ వల్లే ఇది సాధ్యమైంది. కాకతీయ రెడ్డి రాజులు కట్టిన దేవాలయం కూల్చివేతకు వ్యతిరేకంగా చేసిన నిరసనే నేను, పెద్ది కలిసి చేసిన చివరి కార్యక్రమం. అదే మా ఇద్దరి కలయికలో చివరిది అవుతుందని నేను కలలో కూడా అనుకోలేదు. ఒక చిన్న రైతు కుటుంబంలో పుట్టి, పోరాటాల ద్వారా ఎదిగిన నాయకుడు సుదర్శన్ రెడ్డి. ఉమ్మడి జిల్లా పార్టీ అధ్యక్షుడిగా, సివిల్ సప్లైస్ ఛైర్మన్గా, ఎమ్మెల్యేగా, బీఆర్ఎస్ కుటుంబ సభ్యుడిగా ఆయన గురించి ఎంత చెప్పుకున్నా, ఎంత మాట్లాడుకున్నా తక్కువే.గతంలో మేమిద్దరం బియ్యాల జనార్దన్ ఇంట్లో కిరాయికి ఉండేవాళ్లం. నేను, పెద్ది దాదాపు నెల, 40 రోజుల పాటు ఆ ఇంట్లో కలిసి ఉన్నాం. పరకాల, ఘనపూర్ ఉపఎన్నికల సమయంలో బాధ్యతలను భుజాన వేసుకుని పార్టీని గెలిపించుకున్నాం. అప్పుడు ఆయనకు అన్నం, నిద్ర, ఆకలి అనేవే ఉండేవి కావు. మాకు తెలంగాణ కావాలి, కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ సాధించుకోవాలని ప్రతిక్షణం తపనపడ్డ గొప్ప ఉద్యమకారుడు ఆయన. అలాంటి నాయకుడిని కోల్పోవడం కేవలం నర్సంపేటకు, ఉమ్మడి వరంగల్ జిల్లాకే కాదు.. యావత్ తెలంగాణ రాష్ట్రానికి, బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటు. పెద్ది సుదర్శన్ రెడ్డి లేని మీటింగ్లో, అది కూడా నర్సంపేట గడ్డ మీద నేను పాల్గొంటానని ఎప్పుడూ ఊహించలేదు.ఉద్యమ సమయంలో ఒక అమరవీరుని అంతిమ యాత్రలో పాల్గొంటున్నప్పుడు.. పోలీసులతో జరిగిన తోపులాటలో నేను డీసీఎం పైనుంచి కింద పడిపోయాను. అప్పుడు నన్ను పెద్ది సుదర్శన్ రెడ్డి ఏ ఆసుపత్రిలో అయితే చేర్పించి ప్రాణాలు కాపాడాడో.. అదే ఆసుపత్రిలో ఆయనను నేను చివరిచూపు చూడాల్సి వస్తుందని కలలో కూడా అనుకోలేదని అన్నారు. (ఈ విషయాన్ని చెబుతూ హరీశ్ రావు తీవ్ర భావోద్వేగంతో కన్నీరు పెట్టుకున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఆయనను భయపెట్టినా, ప్రలోభపెట్టినా, ఎన్ని రకాలుగా ఒత్తిడి చేసినా ఆయన తలొగ్గలేదు. ప్రభుత్వ అక్రమాల మీద అదే పాత ఉద్యమ స్ఫూర్తితో చివరి శ్వాస దాకా కొట్లాడిండు. భౌతికంగా సుదర్శన్ రెడ్డి మన మధ్య లేకపోయినా.. ఆయన చేసిన పోరాటం, ప్రజల కోసం పడ్డ తపన, ఆయన జ్ఞాపకాలు మన గుండెల్లో ఎప్పటికీ పదిలంగా ఉంటాయని అన్నారు.

తెలంగాణలో ముగిసిన సర్ ప్రక్రియ

మొదటిపేజీ తరువాయి

3,38, 26,448 ఉన్నారు. తెలంగాణ వ్యాప్త ంగా 78.14 శాతం డిజిట లైజేషన్ నమోదైంది. డిజిటలైజేషన్లో హైదరాబాద్ 58.58 శాతంతో చివరి స్థానంలో ఉంది. ఆ తర్వాత స్థానాల్లో మేడ్చల్ మల్కాజిగిరి 63.82 శాతం, రంగారెడ్డి 64.91 శాతం రికార్డయ్యింది. అత్యధిక డిజిటలైజేషన్తో యాదాద్రి భువనగిరి 94.30 తొలి స్థానంలో ఉంది. ఆ తర్వాత స్థానాల్లో మెదక్ 90.54 శాతం, సూర్యాపేట 90.43 శాతం డిజిటలైజేషన్ పూర్తి అయింది. కుమురం భీమ్ ఆసిఫాబాద్లో 89.45 శాతం, జగిత్యాలలో 89.60 శాతం పూర్తి అయింది. రెండు సార్లు గడువు పొడిగించిన హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో డిజిటలైజేషన్ పెరగలేదు.

భూభారతితో రైతులకుభరోసా కల్పించిన ప్రజాప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి...

మనిషికి ఎలాగైతే ఆధార్ ఉందో, భూములకు కూడా భూధార్ ఇస్తామని చెప్పారు. రైతులందరి సహకారంతో భూముల విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఒక భద్రత, భరోసా కల్పిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. రైతన్నల దీవెనలతో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని, అన్నదాతను రాజు చేయడమే తమ లక్ష్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. గడిచిన రెండున్నరేండ్లలో వేల కోట్లు రైతన్నల కోసం ఖర్చు చేశామని, జెనీవినీ ఎరగని విధంగా పంటలు పండించామని ఆయన తెలిపారు. గతంలో సేకరించిన ధాన్యాన్ని స్టోర్ చేసే కెపాసిటీ లేకపోయినా.. చివరి గింజ వరకు కొంటామన్న అచ్చిన మాటను కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుందని గుర్తుచేశారు. హనుమకొండ బిల్లా కమలాపూర్ మండలం గూడూరులో లబ్దిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో పొంగులేటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. రైతులకు సంకెళ్లు వేసి, వరి వేస్తే ఉరి అన్న బీఆర్ఎస్ నాయకులు.. నేడు ధాన్యం కొనుగోళ్లపై రాజకీయం చేస్తూ పాదయాత్రలతో తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సహకరించడం లేదని, పదే పదే ఈ మాట చెప్పడంలో ఎలాంటి సంకోచం అవసరం లేదని.. పదేండ్లు రాష్ట్రాన్ని దోచుకున్న వారే నేడు గోబెల్స్ ప్రచారాలు చేస్తూ ఎద్దేవా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో పిల్లలకు వివాదాలు లేని ఆస్తి ఇవ్వాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్న మంత్రి.. భూభారతి ద్వారా ద్వారా రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో 70 -సర్వే చేపడుతున్నట్లు వెల్లడించారు. మూడు, నాలుగు విడతల్లో వ్యవసాయ భూములతో పాటు మిగతా ఆస్తులను కూడా మ్యాపులతో సహా అందజేస్తామని, గత ప్రభుత్వం తెచ్చిన 'ధరణి'ని బంగాళాఖాతంలో వేస్తామని చెప్పిన మాటను నిలబెట్టుకున్నామని స్పష్టం చేశారు. ఎలాంటి స్వార్థం లేకుండా రైతుల కోసం పనిచేస్తున్నామని పేర్కొన్న ఆయన.. ఎల్ నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు నీరు తక్కువగా వినియోగించే పంటలనే సాగు చేయాలని విజ్ఞప్తి చేశారు. హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఎమ్మార్వో కార్యాలయానికి శంకుస్థాపన మరియు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల నూతన భవనాన్ని మంత్రులు కలిసి ప్రారంభించడం హుజూరాబాద్ నియోజకవర్గం కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో డబుల్ బెడ్రూమ్ ఇళ్లను సహచర మంత్రులు ప్రారంభించడం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ దాహత్ బాజ్పేయి, ఇతర ముఖ్య నేతలు అధికారులు పాల్గొన్నారు.

క్విట్ ఇండియా స్ఫూర్తితో జైల్ భరో విజయవంతం

ఆసిఫాబాద్ లో ర్యాలీ, రాస్తారోకో



జననినాదం,ఆసిఫాబాద్జిల్లా ప్రతినిధి ఆగష్టు 10: సీఐటియు--రైతు--వ్యవసాయ కార్మిక సంఘాల దేశవ్యాప్త పిలుపులో భాగంగా క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో సోమవారం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో జైల్ భరో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.జిల్లా కలెక్టరేట్ నుంచి బస్టాండ్ ఏరియా చౌరస్తా వరకు కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ చౌరస్తా వద్ద రాస్తారోకో చేపట్టారు. రాస్తారోకోను భగ్నం చేసేందుకు పోలీసులు ప్రయత్నించడంతో నాయకులు, పోలీసుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది.ఈ కార్యక్రమానికి సీఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా ఇన్‌చార్జి కామ్రేడ్ భూపాల్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్రంలోని ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా, కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, సామాన్య ప్రజలకు వ్యతిరేకంగా విధానాలను అమలు చేస్తోందని విమర్శించారు.నాలుగు కార్మిక నియమావళులను వెంటనే ఉపసంహరించుకోవాలని, కార్మికులకు కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని, రైతు రుణమాఫీ చట్టం తీసుకురావాలని కోరారు.ఉపాధి హామీ పథకానికి నిధులు పెంచి సంవత్సరానికి 100 రోజుల పని హామీని వికడ్బందీగా అమలు చేయాలని, అంత్యోదయ కుటుంబాలకు ప్రస్తుతం అందిస్తున్న 35 కిలోల బియ్యాన్ని యథాతథంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు.విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించే విధానాలను ఉపసంహరించుకోవాలని, రైతులకు ఉచిత విద్యుత్‌ను కొనసాగించాలని అన్నారు. కార్పొరేట్ అనుకూల, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, ప్రజలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు సీఐటియు జిల్లా కార్యదర్శి రాజేందర్, సీఐటియు ఉపాధ్యక్షులు బాలకిషన్, శ్రీకాంత్, సంయుక్త కార్యదర్శి వెలిశాల కృష్ణమాచారి, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తీక్, ఐఎఫ్టియు నాయకులు చాంద్ పాషా, టియుసిఐ తిరుపతి, ఐద్వా జిల్లా సంయుక్త కార్యదర్శి నంది పద్మ మరియు సిఐటియు నాయకులు మాట్లా రాజు, శంకర్, రాజేశ్వరీ, స్వరూప, గంగామణి, జయ, తేకం ప్రభాకర్, మాడవి చంద్రకళ, భీంభాయ్, సంతోష్, బుద్దు, సమ్మయ్య, నవీన, వనిత.సీఐటియు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు, ప్రజా సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కేసీఆర్ మళ్లీ సీఎం కావాలి

ఎర్రవల్లి వరకు పాదయాత్రకు జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే



జననినాదం,ఆసిఫాబాద్జిల్లా ప్రతినిధి ఆగష్టు 10: "మళ్లీ కేసీఆర్ సీఎం కావాలి" అంటూ ఆసిఫాబాద్ నియోజకవర్గం వాంకిడి మండలం నుండి కేసీఆర్ అభిమానులు జాడి తిరుపతి, దుర్గం శంకర్ ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రం వరకు పాదయాత్రకు బయలుదేరారు.ఈ కార్యక్రమాన్ని ఆసిఫాబాద్ శాసన సభ్యురాలు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోవా లక్ష్మీ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రానికి కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని అన్నారు.తెలంగాణ రాష్ట్రానికి కేసీఆర్ శ్రీరామ రక్ష అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ సింగిల్ విండో చైర్మన్ అలీ భాయ్, మున్సిపల్ వైస్ చైర్మన్ అహ్మద్, కౌన్సిలర్ సలాం, వాంకిడి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు డా. అజయ్, వాంకిడి సర్పంచ్ సతీష్, మాజీ సర్పంచ్ తుకారాం, రాజంపేట సర్పంచ్ బుర్స పోచయ్య, ఉప సర్పంచ్ మామిడి లక్ష్మి, యూత్ అధ్యక్షులు రాకేష్, అషుతోష్, శైలేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంఘాలకు వీవో భవనం ఎంతో ఉపయోగకరం

సుంకిడి సర్పంచ్ రాథోడ్ గణపతి



జననినాదం, సిరికొండ 10: మహిళా సంఘాల కార్యకలాపాలకు వీవో భవనం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని సుంకిడి గ్రామ సర్పంచ్ రాథోడ్ గణపతి అన్నారు. మండలంలోని సుంకిడి గ్రామంలో సోమవారం రూ.10 లక్షలతో నిర్మించనున్న వీవో భవనానికి మహిళా సంఘం సభ్యులతో కలిసి ఆయన భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరయ్యాయని, త్వరితగతిన పనులు పూర్తి చేసి మహిళా సంఘాలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. గ్రామంలో మహిళా సంఘాల బలోపేతానికి అవసరమైన సహకారం అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాయిసిడం భీంరావ్, వీవోలు కౌసల్య, కోత్మబాయి, ఈశ్వర్, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

భూపాలపల్లిలో డీజీపీ సీవీ ఆనంద్ పర్యటన



భూపాలపల్లి 10: ఉమ్మడి వరంగల్ జిల్లా పర్యటనలో భాగంగా భూపాలపల్లి జిల్లాకు వచ్చిన డీజీపీ సీవీ ఆనంద్ పోలీసు అధికారులతో నేరాల నియంత్రణ, సైబర్ నేరాలు, గంజాయి అక్రమ రవాణా, రోడ్డు ప్రమాదాల నివారణ, మహిళల భద్రత తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. పోలీస్ ప్రధాన కార్యాలయంలో నూతన జిమ్ సెంటర్ను ప్రారంభించి, సిబ్బంది ఆరోగ్యం, శారీరక దృఢత్వంపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని తెలిపారు. అరైవ్ ఆలైవ్ కార్యక్రమంలో భాగంగా పోలీసు సిబ్బందికి హెల్మెట్లను పంపిణీ చేసి, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన పెంచడం, గంజాయి అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవడం, రోడ్డు ప్రమాదాలను తగ్గించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. భూపాలపల్లి, ములుగు జిల్లాల పోలీసులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని డీజీపీ తెలిపారు.

ఎదులపాడ్‌లో హైమాస్ట్ లైట్లు ఏర్పాటు



జననినాదం,తిర్యాణి 10: మండలంలోని ఎదులపాడ్ గ్రామంలో రెండు హైమాస్ట్ లైట్ల ఏర్పాటుకు సోమవారం పనులు ప్రారంభమయ్యాయి. ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మి కృషి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు హనుమండ్ల జగదీశ్ సహకారంతో లైట్లు మంజూరు కాగా గ్రామ సర్పంచ్ మడావి పార్వతి అంబరావు ఆధ్వర్యంలో సోమవారం ఫిట్టింగ్ పనులు చేపట్టారు. గ్రామంలోని జై పెర్సపెన్ గుడి వద్ద హైమాస్ట్ లైట్ ఏర్పాటు చేయాలని మడావి పరివార్‌తోపాటు గ్రామస్థులు, పీవీటీజీ తెగకు చెందిన మహిళలు సర్పంచ్‌ను కోరారు. బతుకమ్మ వేడుకలు, ఇతర కార్యక్రమాలకు ఈ లైట్లు ఎంతగానో ఉపయోగపడతాయని వారు తెలిపారు. స్పందించిన సర్పంచ్ వెంటనే ఫిట్టింగ్ పనులు చేపట్టించారు. లైట్లు మంజూరు చేయడానికి కృషి చేసిన ఎమ్మెల్యే కోవా లక్ష్మికి గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పటేల్ మడావి మోతిరాం, పెన్ కాటోడాల్ మడావి జలపతిరావు, కారోబారి మడావి రామకృష్ణ, మడావి తిరుపతి, గ్రామస్థులు పాల్గొన్నారు.

స్టైపెండ్ పెంపు కోసం ఆయుష్ వైద్యుల వంటావార్పు

సమ్మె ఏడో రోజుకు చేరినా స్పందించని ప్రభుత్వం



హైదరాబాద్10: స్టైపెండ్ పెంపు డిమాండ్తో ఆయుష్ హౌస్ సర్జన్లు, పీజీ విద్యార్థులు చేపట్టిన నిరవధిక సమ్మె ఏడో రోజుకు చేరింది. సోమవారం రామంతాపూర్లోని జేఎస్పీఎస్ ప్రభుత్వ హోమియోపతి మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్ వద్ద వంటావార్పు నిర్వహించి నిరసన తెలిపారు. తెలంగాణ ఆయుష్ హౌస్ సర్జన్స్?పీజీ విద్యారుల జేఏసీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. అల్లోపతి వైద్య విద్యార్థులతో సమానంగా స్టైపెండ్ పెంచాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అసెంబ్లీలో ఆయుష్ వైద్యుల స్టైపెండ్ పెంపు అంశాన్ని ప్రస్తావించారని జేఏసీ ప్రతినిధులు గుర్తుచేశారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కూడా సమస్య పరిష్కారం కాకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి స్టైపెండ్ పెంచాలని, లేకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఎడ్లబండే అంబులెన్స్..!

అనారోగ్య మహిళను ఆస్పత్రికి తరలించేందుకు తప్పని తిప్పలు
పట్టించుకోని అధికారులు, నేతల తీరుపై గ్రామస్థుల ఆగ్రహం



జననినాదం,తిర్యాణి 10: మారుమూల గిరిజన గ్రామాల్లో రహదారి కష్టాలు ఎంత తీవ్రంగా ఉన్నాయో తిర్యాణి మండలం గుండాలలో జరిగిన ఘటన కళ్లకు కట్టింది. అనారోగ్యానికి గురైన కుడ్మేత ఏసుబాయిని ఆస్పత్రికి తరలించేందుకు అంబులెన్స్ గ్రామంలోకి రాలేదు. దీంతో ఎడ్లబండే అంబులెన్స్గా మారింది. కుటుంబ సభ్యులు ఆమెను ఎడ్లబండిపై ఎక్కించి ప్రధాన రహదారి వరకు తీసుకెళ్లాల్సి వచ్చింది. గుండాలకు సరైన రహదారి సౌకర్యం లేకపోవడంతో అత్యవసర సమయాల్లో అంబులెన్స్లు గ్రామానికి చేరడం లేదని స్థానికులు వాపోతున్నారు. అనారోగ్యానికి గురైన వారిని ఎడ్లబండ్లు, ఇతర వాహనాలపై ప్రధాన రహదారి వరకు తరలించిన తర్వాతే అంబులెన్స్ లేదా ఇతర వాహనాలు అందుబాటులోకి వస్తున్నాయని చెబుతున్నారు. వైద్యం కోసం వెళ్లాల్సిన రోగిని ముందుగా రహదారి కోసం పోరాడించాల్సిన పరిస్థితి ఏర్పడిందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గుండాలకు రహదారి సౌకర్యం కల్పించాలని, అత్యవసర వేళల్లో అంబులెన్స్ గ్రామానికి చేరేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

యువతే దేశ భవిత

జనత నవతను కోరుతుంది యువత ముందుకు దూకుతుంది.

ఉగ్రవాదం అగ్రవాధం
హింసావాదం అవినీతిని
అడ్డుకొని అశాంతికి
ఆజ్యం పోసే అలజడులు
పురికొల్పే కుల మత
ఘర్షణలు కూల్చటానికి
ధైర్యం అనే ఆయుధంతో
యువత ముందుకు
సాగుతుంది.సాంప్రదా
యాల ముసుగులో
తర తరాలుగా జరుగుతున్న
దారుణ మారణ కాండను
ఆపటానికి కుట్ర కుళ్ళు
కుటిల రాజకీయాలను
కూల్చటానికి యువత
ప్రతిన భూనాలి.అభివృద్ధి
శక్తులకు ప్రగతి పురోగతికి
సమాజ వికాసానికి
సమైక్యత సంఘీభావంతో
సమాయ్యాత్తమై
స్వర్ణ భారత్ సాధనలో
యువత క్రియాశీల
శక్తిగా ఎదుగాలి.
సామాజిక సమరసతకు
లింగ సమానత మహిళా
యువజన సాధికారిత కై
యువత కృషిచేయాలి.
యువత రాజకీయరంగ
ప్రవేశంతో నవరాజకీయా
లకుపునాదులు వేయాలి.
అవినీతి అక్రమార్కుల
ఆగడాలను అడ్డుకోవాలి
నీతిమంతులను అభివృధి
వాదులను అందుబాటులో
ఉండే సంఘ సేవకులను
కర్తవ్య పాలకులను
ప్రజా ప్రతినిదులుగా
ఎన్నుకోవాలి.పట్టుదల
పరోపకారం ప్రగతి
పురోగతి సాధనలో
యువతసారథులుగా
ఎదుగాలిస్నేహం
సౌభ్రాతృత్వం
సహనం సహకారం
సంఘీభావం సమన్వయం
సమత మమత
సమానత్వ సాధనలో
యువత అంబాసిదర్లుగా
నిలువా ఆప్యాయత
అనురాగాల
బాటలో పగలు పట్టింపులు
లేని హింసా రహిత
సమాజ స్థాపనే ధ్యేయంగా స్వార్థం
సంకుచితత్వం ప్రాంతీయ
దురభిమానం లేని
జాతీయాభిమానమే
కేంద్రంగా నవ సమాజ
నిర్మాణమే లక్ష్యంగా
మోసాలు ద్వేషాలు
దోషాలు దోపిడి దొంగతనం లేని
ఆదర్శ సమాజ నిర్మాణానికి
మార్గదర్శిగా యువత
నిలువాలి.న్యాయం ధర్మరక్షణలో
యువత సైనికులుగా
ఎదుగాలి.దేశ సమగ్రాభ్రిద్ధియే
ఎజెండాగా అంకితభావమే
థర్మంగా శాంతి ప్రగతి
పురోగతిసాధనకుయువత
ఉద్యవించాలి.అవినీతి
అక్రమాలఅరాచక శక్తుల
ఆట కట్టించాలి అవినీతి రహిత
సమాజ స్థాపనతో
సుపరిపాలన ప్రక్రియలో యువత
భాగస్వాములు కావాలి సామాజిక
సంక్షేమం సమతా సామాజిక
న్యాయం కోసం యువతనడుం
బిగించాలి.యువత వజ్రోత్సవ
స్వాతంత్ర ఫలాలను ప్రజల
ముంగిట్లో చేర్చటానికి వారథిగా
నిలువాలి.యువత ప్రతిభతో
ప్రగతిని సాధిస్తూ సాంకేతిక
విజ్ఞానంతోఉత్పాదక శక్తిగా
ఎదిగిసామాజిక ఆర్థిక
సాంస్కృతికపునర్జీవనంలో
యువత చోదక శక్తిగా వెలుగాలి
ఆత్మనిర్భర భారత్ నిర్మాణంలో
నైపుణ్యం నవీనీకరణతో జనత
గతిని స్థితిని మార్చే
దిక్సూచిగా
నిలువాలిసుస్తిరాభివృది
న్యయం న్యమృద్ధన్యదేశీ
స్వాభిమాన భారత్ లక్ష్య
సాధనలో జాతి ఉజ్వల
భవిష్యత్తు యువత సంకల్పం
కావాలి.
అభివృద్ధి భారత్నిర్మాణంలో
యువ శక్తి బలమైన శక్తిగా
ఎదుగాలియువత
భారత జాతి భవితగానిలిచి
విశ్వంలోభారత్ కీర్తి ప్రతిష్టలు
పెంచాలి.

(ఆగస్ట్12 అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా యువత భావి కార్యాచరణగురించి వ్రాసిన కవిత)

నేదునూరి కనకయ్య
అధ్యక్షులుతెలంగాణ
ఎకనామిక్ ఫోరం
కరీంనగర్
9440245771



ప్రియాంక తండ్రిని ఓదార్చిన మంత్రి వాకిటి



నికింద్రాబాద్ 10: గాంధీ ఆస్పత్రిలోని మార్చురీలో మెడికో విద్యార్థి ప్రియాంక భౌతికకాయానికి మంత్రి వాకిటి శ్రీహరి, మాజీ ఎమ్మెల్యే, ఏఐసీసీ సెక్రటరీ సంపత్ కుమార్ తదితరులు నివాళులు అర్పించారు. మంత్రి వాకిటి శ్రీహరి ప్రియాంక తండ్రిని ఓదార్చి ధైర్యం చెప్పారు. మంత్రి మాట్లాడుతూ ప్రియాంక ఘటన అత్యంత దురదృష్టకరం. ప్రియాంక మరణానికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి మాకు, అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. భవిష్యత్ లో ఇలాంటి సంఘటనలు జరుగకుండా కఠిన నిర్ణయాలు తీసుకోవడం ఆవశ్యకరమని అన్నారు. ప్రియాంక కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది. చట్టాల్లో ఉన్న లొసుగులను ఆసరా చేసుకొని తప్పించుకోకుండా కఠినంతరం చేయాలని అన్నారు.